# చైర్ పర్సన్, కౌన్సిలర్లను సన్మానించిన చేయూత



నారాయణపేట మార్చి 12(వుదయం ప్రతినిధి): చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నారాయణపేట మున్సిపల్ చైర్మన్ కొండా శ్వేత సత్యయాదవ్,వైస్ చైర్మన్ భర్త జి.ఆర్ రెడ్డి,14వ వార్డ్ కౌన్సిలర్ అరుణ మనోహర్ లను గురువారం ఆ సంస్థ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించి అంబేద్కర్ చిత్ర పటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షు రాలు పి ఈశ్వరమ్మ చేత స్వ చ్ఛంద సంస్థ ప్రధాన కార్య దర్శి టి మాధవ్ చేయూత స్వచ్ఛంద సంస్థ సభ్యులు పి రమేష్ ,సోఫీ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప స్వచ్ఛంద సేవకులుగా ఎదగండి

**– గీతం విద్యార్థులకు జిల్లా అగ్నిమాపక శాఖాధికారి పిలుపు**



సంగారెడ్డి వుదయం): ఏదైనా అనుకోని విపత్తులు సంభవించినప్పుడు స్వీయ రక్షణతో పాటు తోటి పౌరులను రక్షించడం కోసం వారం రోజుల శిక్షణా తరగతులను గీతం విద్యార్థులకు అందజేస్తున్నామని, దీనిని సద్వినియోగం చేసుకుని గొప్ప స్వచ్ఛంద సేవకులుగా ఎదగాలని సంగారెడ్డి జిల్లా అగ్నిమాపక శాఖాధికారి బి.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. తెలంగాణ అగ్నిమాపక విపత్తు స్పందన అత్యవసర ఁ పౌర రక్షణ శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల 'పౌర రక్షణ స్వచ్ఛంద శిక్షణ సామర్థ్య నిర్మాణం' కార్యక్రమాన్ని గురువారం హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేశారు. దీనిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల సౌజన్యంతో నిర్వహించారు. గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మతో కలిసి, నాగేశ్వరరావు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకులకు (విద్యార్థులకు) అగ్నిప్రమాదాలు, విమాన, రసాయన, అణు విస్ఫోటనం, వరదలు, భవన సముదాయాలు కూలిపోవడం, రోడ్డు ప్రమాదాలు, భూకంపాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తక్షణమే ఎలా ప్రతిస్పందించాలి అనే దానిపై శిక్షణ ఇస్తున్నారు. అలాగే, వైద్య సిబ్బంది సహకారంతో, క్షతగాతులకు ప్రథమ చికిత్సతో పాటు సీపీఆర్ ప్రక్రియ, స్ట్రెచ్చర్లపై తరలింపు వంటి వాటిపై కూడా తర్ఫీదు ఇస్తున్నారు. వీటితోపాటు. జన సమూహాన్ని అదుపు చేయడం, విపత్తు సమయంలో ప్రజలకు ఔషధాలు, ఆహార పంపిణీ వంటి వాటిపై కూడా శిక్షణ ఉంటుంది. ఈ కార్యక్రమం వారం రోజులపాటు (ఈనెల 18వ తేదీ వరకు) కొనసాగనుంది. ఈ శిక్షణలో భాగంగా, తొలిరోజు పటాన్ చెరు అగ్నిమాపక శాఖాధికారి కె.వి. నాగేంద్ర విద్యార్థులకు అగ్నిమాపక పరికరాల వినియోగం, అనుకోకుండా ఏదైనా మంటలు చెలరేగిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ శిక్షణలో కార్యక్రమ ప్రారంభోత్సవంలో సంగారెడ్డి అగ్నిమాపకాధికారి ఎస్. భిక్షపతి, ఇతర అధికారులు, పలువురు సిబ్బంది, గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, ఆధ్యాపకులు ప్రొఫెసర్ కె. మంజునాథాచారి, డాక్టర్ పాత్రుడు, ఎస్టేట్ అధికారులు డీవీఏ మోహన్, ఎం. సతీష్, భద్రతాధికారి కె. సంతోష్ కుమార్ యాదవ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ పూర్తయితేనే ప్రాజెక్టుల పనులు వేగవంతం

**– జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల మార్చి 12 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలో నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్టుల పనులు వేగవంతం కావాలంటే భూసేకరణ ప్రక్రియను పూర్తిచేయాలని ఆర్ అండ్ ఆర్ (రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్మెంట్) కమిషనర్ శివకుమార్ నాయుడు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్టుల పరిధిలో చేపట్టాల్సిన భూసేకరణ పై గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి సంబంధిత అధికారులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల ప్రాజెక్టు పరిధిలో ఇంకా 541 ఎకరాల భూ సేకరణ నోటిఫికేషన్, సర్వేస్థాయిలో ఉందని, ప్రక్రియ పూర్తి చేస్తే ప్రభుత్వం నిర్వాసితులకు సత్వరమే డబ్బులు చెల్లించేందుకు సిద్ధంగా ఉందన్నారు. నల్ల సోమనాద్రి గట్టు ఎత్తిపోతల ప్రాజెక్టు కు రిజర్వాయర్ నిర్మాణానికి ఇంకా 212 ఎకరాలు, గట్టు కుడి, ఎడమ కాలువలకు 249 ఎకరాల భూసేకరణ చేపట్టాల్సి ఉందన్నారు. ఆర్డీఎస్ పరిధిలో మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి 567 ఎకరాల భూమి సేకరించాల్సి ఉన్నందున రైతులకు గ్రామ సభలు నిర్వహించి, అవగాహన కల్పించాలన్నారు. ఆయా ప్రాజెక్టుల భూసేకరణ పూర్తయితేనే నిర్మాణాల పనులు వేగవంతమై, సంబంధిత ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అవకాశం ఉ ంటుందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, పిజెపి సిఈ నాగేంద్రం, ఎస్ఈ రహీముద్దీన్, ఈఈ శ్రీనివాస్, సర్వే ఏడి నూకరాజు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ మహిళలు ఆర్థికంగా ఎదగాలి...

**– రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**– ప్రతి నియోజకవర్గ పరిధిలో సుమారు 200 కుట్టు మిషన్లు పంపిణీ**



ఖమ్మం వుదయం బ్యూరో కూసుమంచి, మార్చి–12: మైనారిటీ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిహొగురువారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన మస్జిద్ కమిటీలకు రంజాన్ గిఫ్ట్ పాకెట్స్, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ముస్లిం మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని మైనారిటీ సోదరులు ఒక్కపొద్దులు రోజా ఉంటూ అల్లాను ప్రార్థిస్తూ, సర్వ మత ప్రజలందరూ చల్లగా ఉండాలని ప్రార్థనలు చేస్తూ, పవిత్రమైన మనస్సు చాటుతున్నందుకు అభినందనలు తెలిపారు. అల్లా మైనార్టీ సోదరుల కోరిక తీర్చాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేదవానికి అండదండలుగా ఉంటూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గ పరిధిలో సుమారు 200 కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మైనారిటీ సోదరీమణులు కుట్టు మిషన్లతో వారి నైపుణ్యాన్ని ఉపయోగించి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మహిళలు కూడా సంపాదించడం ప్రారంభించిన తర్వాత కుటుంబాలు మరింత ఆర్థికంగా స్థిరపడతాయని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూలి పవిత్ర రంజాన్ నెలలో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం పాలేరు నియోజకవర్గానికి చెందిన 163 మంది ముస్లిం మైనారిటీ మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లను, కూసుమంచి మండల మస్జిద్ కమిటీలకి 350 రంజాన్ గిఫ్ట్ పాకెట్స్ లను మంత్రి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో పాలేరు నియోజక వర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దోమడుగు వార్డులో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**– మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్**



కాలనీలో పేరుకు పోయిన చెత్తను పరిశీలిస్తున్న దృశ్యం

గుమ్మడిదల, మార్చి 12(వుదయం) మున్సిపల్ పరిధిలోని దోమడుగు 18వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. స్థానిక వార్డు కౌన్సిలర్ నర్సంపల్లి రాజిరెడ్డి ఆ వార్డులోని సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గురువారం కౌన్సిలర్ రాజిరెడ్డితో కలిసి చైర్మన్ కుమార్ గౌడ్ కాలనీ పరిధిలో పర్యటించి స్థానిక పరిస్థితులను పరిశీలించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల పరిస్థితి, త్రాగునీటి సరఫరా, చెత్త తొలగింపు, స్ట్రీట్ లైట్లు, విద్యుత్ సమస్యలపై స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అతి త్వరలో పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని చైర్మన్ కుమార్ గౌడ్ తెలిపారు. మున్సిపల్ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, స్థానిక సమస్యలను దశలవారీగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభిశెట్టి రాజశేఖర్, నాయకులు మద్ది శేఖర్ రెడ్డి, కృష్ణ, కిషోర్, అర్జున్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు లో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల మార్చి 11 (వుదయం ప్రతినిధి) పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలో జగిత్యాల జిల్లా ఎంఐఎం పార్టీ అధ్యక్షులు లియాకత్ అలీ మోసిన్ స్వగృహంలో బుధవారం ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లను ఏంఐఏం జిల్లా అధ్యక్షులు సత్కరించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ వైస్ చైర్మన్ మన్సూర్ అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ కౌన్సిలర్ లు సీనియర్ పాత్రికేయులు మైనార్టీ నాయకులు పట్టణ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# సంస్కృతి స్కూల్‌లో ఫైర్ సేఫ్టీ అవేర్‌నెస్ డెమో

**– విద్యార్థులకు అగ్నిమాపక భద్రతపై అవగాహన**



చేవెళ్ల మార్చ్ 12 (వుదయం): చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని గురువారం పామెన శివారులో ఉన్న సంస్కృతి స్కూల్‌లు విద్యార్థులు మరియు సిబ్బందికి అగ్నిమాపక భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ఫైర్ సేఫ్టీ అవేర్‌నెస్ డెమో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాలను ఎలా నివారించాలి అనే అంశాలపై విద్యార్థులకు వివరించారు. అగ్నిప్రమాదాలకు కారణమయ్యే సాధారణ కారణాలు ఏమిటి, వాటిని ముందస్తుగా ఎలా అరికట్టాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో అగ్నిని ఎలా అదుపులోకి తేవాలి, ఫైర్ సేఫ్టీ పరికరాలను ఎలా ఉపయోగించాలి అనే అంశాలపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. ఈ డెమో ద్వారా విద్యార్థులు భద్రతా చర్యల ప్రాముఖ్యతను తెలుసుకుని అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని గ్రహించారు. ఈ కార్యక్రమాన్ని హెడ్ కానిస్టేబుల్ దస్తగిరి ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు ప్రశాంత్, గోపాల్, నరసింహ, శివకుమార్ నిర్వహించి విద్యార్థులకు ఉపయోగకరమైన భద్రతా సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఏ. శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రేహానా మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సీబీఐ 'చిల్లర రాజకీయం'పై తీవ్ర విమర్శలు



చేవెళ్ల, మార్చి12(వుదయం): రాజకీయ కక్ష సాధింపులో భాగంగా కల్వకుంట్ల కవితపై మోపిన అబద్ధపు కేసుల్లో సీబీఐ మరోసారి నాటకాలు ఆడుతోందని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఆధారాలు లేక ట్రయల్ కోర్టు కొట్టివేసిన కేసులో మళ్లీ హైకోర్టుకు అప్పీల్‌కు వెళ్లడం సీబీఐ "మేకపోతు గాంభీర్యం" ప్రదర్శించడమేనని ఆయన అన్నారు. ఈ మేరకు గురువారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో పాండురంగారెడ్డి పలు అంశాలను ప్రస్తావించారు. మూడేళ్ల పాటు జరిగిన సుదీర్ఘ విచారణ అనంతరం కవితపై ఎలాంటి ఆధారాలు లేవని తేల్చి రౌస్ అవెన్యూ కోర్టు కేసును కొట్టివేసిందని ఆయన గుర్తుచేశారు. అంతేకాక తప్పుడు విచారణ జరిపిన సీబీఐ అధికారిపై విచారణకు ఆదేశించడం ఆ సంస్థకు చెంపపెట్టు వంటిదని పేర్కొన్నారు. కవిత ఫోన్లు ధ్వంసం చేశారని గతంలో సీబీఐ చేసిన ప్రచారం అసత్యమని, ఆమె స్వయంగా కోర్టుకు ఫోన్లు సమర్పించడంతో సీబీఐ అభాసుపాలైందని పాండురంగారెడ్డి తెలిపారు. కేంద్ర పాలకుల మెప్పు కోసం దర్యాప్తు సంస్థలు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. స్థానిక సిబ్బంది ద్వారా ఇవ్వగల నోటీసుల కోసం ఢిల్లీ నుంచి అధికారులు రావడం ప్రజాధనం వృథా చేయడమేనని అన్నారు. ఇది కేవలం మీడియాలో హడావుడి సృష్టించి అల్పసంతోషం పొందే ప్రయత్నమేనని ఆయన వ్యాఖ్యానించారు. న్యాయవ్యవస్థపై విశ్వాసం మూడేళ్లు వందల మందిని విచారించినా రౌస్ అవెన్యూ కోర్టులో నిలవని ఆధారాలు హైకోర్టు లేదా సుప్రీంకోర్టులో నిలుస్తాయని భావించడం భ్రమేనని పాండురంగారెడ్డి అన్నారు. కేసు ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్నందున ఎక్కువగా మాట్లాడలేమని పేర్కొంటూ, చివరికి ధర్మమే గెలుస్తుందని, కవిత నిష్కళంక నాయకురాలిగా మరోసారి నిరూపితమవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# గవర్నర్ శుక్లా ను కలిసిన నాగురావు నామాజీ



నారాయణపేట టౌన్ మార్చి 12(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ గా బాధ్యతలు చేప ట్టిన శివప్రతాప్ శుక్లా ను బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ మర్యాద పూర్వకంగా కలి శారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మె ల్యే చింతల రామచంద్రారె డ్డి,జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు టి.ఆచారి ఇతర రాష్ట్ర బిజెపి నాయకు లు పాల్గొన్నారు.

# నల్లబండగూడెంలో మెగా వైద్య శిబిరం

**– 400 మందికి పరీక్షలు**



కోదాడ గ్రామీణం మార్చి 12(వుదయం): పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని గ్రామ సర్పంచ్ అలసకాని భవాని శరభేశ్వరరావు అన్నారు. గురువారం చక్కా చన్నయ్య జ్ఞాపకార్థం ఐషు ప్రొడక్ట్స్ అధినేత చక్కా హరిబాబు సహకారంతో యశోద హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరంలో సుమారు 400 మందికి షుగర్, బీపీ, ఈసీజీ, 2డీ ఎకో, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పైడిమర్రి సత్యబాబు, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ్ రాజశేఖర్, ఓరుగంటి కిట్టు, యధా సుధాకర్, హైమావతి, శ్రీనివాసరావు, కొత్తూరి శ్రీనివాసరావు, అనిల్, వైస్ సర్పంచ్ యరమల అరుణ, మాజీ సర్పంచ్ సుశీల బెంజిమన్, రంగారావు, నల్లపాటి నరసింహారావు, ముంద్ర శివరామకృష్ణ, మాగంటి ముత్తయ్య, బోయిల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# "99 రోజుల ప్రగతి పాలన"లో భాగంగా మెడికల్ క్యాంప్ ప్రారంభం



చేవెళ్ల, మార్చి12(వుదయం): చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన మెడికల్ క్యాంపును చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "99 రోజుల ప్రగతి పాలన" కార్యక్రమంలో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... ప్రజలకు వైద్య సేవలు సులభంగా అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత విస్తరించేందుకు ఇలాంటి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు వైద్యులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమాజ సేవలో కార్పొరేట్ సంస్థల పాత్ర ప్రశంసనీయం

**– మంత్రి దామోదర రాజనర్సింహ**



సంగారెడ్డిజిల్లా, మార్చి 12(వుదయం ప్రతినిధి): కార్పొరేట్ సంస్థలు తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR) కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. తోషిబా ట్రాన్స్మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తమ సి ఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు అందజేసిన రెండు బస్సులను గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి ప్రారంభించారు. అనంతరం సంగారెడ్డి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల మరియు జోగిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్‌లకు ఆ బస్సులను కంపెనీ డైరెక్టర్ మారుమోటో చేతుల మీదుగా మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నర్సింగ్ విద్యార్థుల రవాణా సౌకర్యార్థం అందజేసిన ఈ బస్సుల ద్వారా వారికి ఎంతో సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఇటువంటి సహకారం అందించడం ద్వారా సంస్థ సమాజం పట్ల తన బాధ్యతను చాటుకుందని ఆయన అభినందించారు. అదేవిధంగా బిడెకన్నె మహిళా సంఘం సభ్యులు తయారు చేసే ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యం కల్పించేందుకు తోషిబా సంస్థ సి ఎస్ ఆర్ నిధుల ద్వారా అందజేసిన మినీ వ్యాన్‌ను (Tata Ace) మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనం ద్వారా మహిళా సంఘం ఉత్పత్తుల విక్రయాలు పెరగడమే కాకుండా, వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సంగారెడ్డి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుశీల, వైస్ ప్రిన్సిపాల్ పద్మజ, జోగిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, బిడెకన్నె మహిళా సంఘం సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా ప్రజా పాలన

గద్వాల మార్చి 12 (వుదయం ప్రతినిధి): 99రోజులు10సూత్రాలు సమగ్రాభివృద్ధికి మార్గాలు ప్రజా పాలన–ప్రగతి ప్రణాళి క'లో భాగంగా 10 కీలక అంశాలతో రేవంత్ సర్కార్ కార్యాచరణలో భాగంగా గద్వాల పట్టణంలో 10 వార్డ్, 11 వార్డ్ 12 వార్డుల ఈ మూడు వార్డుల కలయిక ధరూర్ మెట్టు, కానీ అక్కడ రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ, చెత్త చెదారంతో కంపు కొట్టుతున్న వాసనతో నిండి ఉంది. అక్కడి నుంచి రాయచూర్ కు వెళ్లే వారు, ఇతర గ్రామాలకు పోయే ప్రజలు ముక్కు మీద వేలు వేసుకొని గద్వాల పట్టణపాలనాధికారులను అధికారులను తిట్టుకుంటూ వెళుతుంటారు. దీన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. కౌన్సిలర్లు వచ్చారు కదా ఇప్పుడైనా పట్టణంలో కొంతైనా కొంత అభివృద్ధికి నోచుకుంటుందని వార్డులో ఉన్న ప్రజలు ఆశ పడ్డారు. కానీ ప్రజలకు నిరాశనే మిగిలింది. ఎండాకాలం తీవ్రత మొదలైంది, దోమల బెడద ఎక్కువైంది, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులైన కౌన్సిలర్లు కానీ స్పందిస్తారని,ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు జరిగే కార్యచరణ విధానాన్ని అమలు చేసి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఆయా వార్డుల ప్రజలు కోరుతున్నారు.

# పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత...

- కోరుట్లలో శ్మశానవాటిక డంపింగ్ యార్డ్ శానిటేషన్ పరిస్థితుల పరిశీలన...
- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



కోరుట్ల మార్చి 11 (వుదయం ప్రతినిధి) ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం కోరుట్ల పట్టణ కేంద్రంలో గల శ్మశానవాటిక డంపింగ్ యార్డ్ పట్టణంలోని పారిశుధ్య పరిస్థితులను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా పట్టణంలో నిర్వహణను మరింత మెరుగుపర్చాలని చెత్తను సమయానికి సేకరించి శాస్త్రీయ విధానంలో నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చెత్త నిర్వహణ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన కలెక్టర్ చెత్త వేరు చేసే ప్రక్రియ చెత్త నిర్వహణ విధానం పరిసర ప్రాంతాల పరిశుభ్రతపై అధికారులతో చర్చించారు చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహిస్తూ పరిసర ప్రాంతాల్లో దుర్వాసన కాలుష్యం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు అలాగే డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడుతూ పర్యావరణానికి హాని కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అనంతరం కోరుట్ల పట్టణంలోని శ్మశానవాటికను సందర్శించి నీటి సౌకర్యం అవసరమైన విద్యుత్ దీపాలు పరిసరాల పరిశుభ్రత అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు ప్రజలు ఉపయోగించే ప్రదేశం కావడంతో అవసరమైన సదుపాయాలను మెరుగుపర్చాలని శ్మశానవాటికలో పరిశుభ్రతను నిరంతరం కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు ప్రజా పాలన ప్రగతి కార్యక్రమం లక్ష్యాలను సాధించేందుకు పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మున్సిపల్ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక దారుఢ్యం ఆరోగ్యం క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయి...

- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల మార్చి 12 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ వివేకానంద మినీ స్టేడియంలో తెలంగాణ యూత్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అస్మిత ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి అస్మిత లీగ్ పోటీలను ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అదనపు కలెక్టర్ బిఎస్ లత ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం క్రీడా స్ఫూర్తి పెంపొందిస్తాయని జిల్లా కేంద్రంలో క్రీడల అభివృద్ధికి అను నిత్యం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని జగిత్యాల వివేకానంద ఇండోర్ స్టేడియంలో బాక్సింగ్ షటిల్ తదితర క్రీడలకు క్రీడాకారుల కోసం అన్ని వసతులను కల్పించడం జరిగిందన్నారు క్రీడల అభివృద్ధికి గత ప్రభుత్వంలో చేపట్టిన పనులకు పాత బకాయిలు 30 లక్షల వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో చెల్లించడం జరిగిందని ముఖ్యమంత్రి క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఇటీవల బాక్సింగ్ క్రీడలో ఉత్తమ పథకాలు సాధించిన విద్యార్థిని నీట్ పరీక్షలో సీటు సాధించడం ఆనందదాయకం అన్నారు జగిత్యాల మున్సిపల్ లేదా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులతో



క్రీడ మైదానాల మరింత అభివృద్ధికి కృషి చేస్తానని జగిత్యాల నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు.

నేటి సమాజం లో చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యం అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ రవి కుమార్ కౌన్సిలర్ అరవ లక్ష్మి సిరిసిల్ల శ్రీనివాస్ విద్యార్థులు పిఈటి లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియాలో భాగమైన నారీశక్తి అస్మిత కార్యక్రమం



జగిత్యాల మార్చి 12 (వుదయం ప్రతినిధి) కేంద్ర యువజన క్రీడల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అనుమతితో ఖేలో ఇండియాలో భాగమైన నారీశక్తి అస్మిత కార్యక్రమాన్ని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ ఆధ్వర్యంలో గురువారం జగిత్యాల జిల్లాలో క్రీడల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో భాగంగా 14 నుంచి 17 సంవత్సరాల బాలికలకు కబడ్డీ బాక్సింగ్ అథ్లెటిక్ పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు .

అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలతో పాటు క్రీడలలో కూడా మంచి ప్రతిభ కనబరుస్తున్నారని రానున్న కాలంలో మహిళలకు క్రీడలలో మంచి భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత 22 వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఆరవ లక్ష్మి జిల్లా విద్యాధికారి రాము జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రెటరీ ముత్యం రెడ్డి పేట అధ్యక్షులు పడాల విశ్వప్రసాద్ పీడీలు వీటిలో క్రీడాకారులు పాల్గొన్నారని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ తెలియజేశారు.

# శ్రీశైల పాదయాత్రి కులకు అన్నప్రసాద వితరణ.



అలంపూర్ మార్చి 12 (వుదయం ప్రతినిధి): అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయ సముదాయంలో శ్రీశైల పాద యాత్రికుల కోసం, రాయచూరు జిల్లా ఇడుపునూరు శ్రీ మఠం శివశ్రీ మంజునాథ స్వామి, విశ్వ నాథ స్వామి, వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ మూడు రోజులుగా కొనసాగుతుందని తెలిపారు. శ్రీ మఠం గురువు ఆధ్వర్యంలో శిష్య బృందం భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గత ఆరు సంవత్సరాలుగా ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని జోగులాంబ అమ్మ వారి ఆశీర్వాదంతో కొనసాగిస్తున్నామని, భక్తులందరి సహకారాలతో పాదయాత్రికులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని జరపడం చాలా సంతోషాన్ని ఇస్తుందని, శ్రీవ శ్రీ మఠం మంజునాథ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమం ఏడవ సంవత్సరం కొనసాగుతుందని భక్తులందరూ, నిస్వార్థంగా ఒకరికి ఒకరు గౌరవించుకుని, కుటుంబంలో తల్లి తండ్రిని గౌరవించి, కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయాలని అలాంటప్పుడే సనాతన ధర్మం నిండు నూరేళ్లు వర్ధిల్లుతుందని ఈ సందర్భంగా శ్రీ మంజునాథ స్వామి తెలియజేశారు.

# నరసింహులపేట గ్రామాన్ని సందర్శించిన కేంద్ర బృందం...



జగిత్యాల మార్చి 11 (వుదయం ప్రతినిధి): పెగడపల్లి మండలంలోని నర్సింహునిపేట గ్రామాన్ని జాతీయ పంచాయతీ అవార్డ్స్ 2023-24 సంవత్సరానికి గాను పేదరిక నిర్మూలన జీవనోపాదుల పెంపు కేటగిరిలో భాగంగా జాతీయ స్థాయి అవార్డుకి నామినేట్ అయినందున కేంద్ర బృందం క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా కేంద్ర బృందం తారా చందర్ అండర్ సెక్రటరీ గురువారం గ్రామాన్ని సందర్శించేందుకు విచ్చేసిన సందర్భంగా వారికి గ్రామస్తులు స్వాగతం పలికారు ఈ సందర్భంగా గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు ఇందులో ప్రజలతో ప్రత్యక్షంగా సంభాషించడం జరిగింది తదనంతరం గ్రామంలోని కార్యాలయాలను రికార్డులను పరిశీలించారు అనంతరం వారు గ్రామంలో పరిశీలించిన అంశాలు ప్రజల జీవన ప్రమాణాలను నివేదిక రూపంలో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని తెలిపారు ఈ పరిశీలనలో జెడ్పిసిఈవో గౌతమ్ రెడ్డి డిపిఓ మదన్ మోహన్ ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి గ్రామ సర్పంచ్ రాజమణి వార్డు సభ్యులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పోస్ట్ కార్డుల ఉద్యమం...

- కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్



కోరుట్ల మార్చి 12 (వుదయం ప్రతినిధి) ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టినట్లు కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ తెలిపారు ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణమే లక్ష్యంగా గురువారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి సౌజన్యంతో పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభించారు ఈ సందర్భంగా కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ప్రారంభించిన ప్లాస్టిక్ రహిత సమాజం కోసం చేపట్టిన ఉద్యమం హర్షణీయమని ఇది సమాజానికి ఎంతో దోహదపడుతుందన్నారు భావి తరాలకు ఆరోగ్యకరమైన శుభ్రమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అత్యవసరమని వెల్లడించారు. ప్రజారోగ్యం పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగం తగ్గించి ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ చిలివేరి రాజశేఖర్ లేడీ రిప్రెసెంటేటివ్ అంబల్ల నాగ నిర్మల బార్ అసోసియేషన్ సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# నటరాజ్ కిరాణ సాధారణ సరుకుల దుకాణం ప్రారంభం..



మెట్ పల్లి మార్చి 11 (వుదయం విలేఖరి) మెట్‌పల్లి పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసిన నటరాజ్ కిరాణ సాధారణ సరుకుల దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెట్‌పల్లి పట్టణ పురపాలక సంఘం అధ్యక్షులు మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ లు విచ్చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు పాల్గొని దుకాణ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు వ్యాపార రంగంలో ముందుకు రావాలనే ఉత్సాహం యువతలో పెరుగుతుండడం ఆనందదాయకమని వారు పేర్కొన్నారు అనంతరం పురపాలక సంఘం అధ్యక్షులు మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో కొత్త వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందన్నారు ప్రజలకు నాణ్యమైన సరుకులు అందిస్తూ వ్యాపారాన్ని అభివృద్ధి పరచాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పట్టణ వ్యాపారవేత్తలు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పట్టణ ప్రముఖులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు అనంతరం దుకాణ యజమానులను పట్టణ ప్రముఖులందరూ అభినందించారు.

# స్కానింగ్ సెంటర్ల ప్రారంభం...



కోరుట్ల మార్చి 12 (వుదయం ప్రతినిధి) మెట్ పల్లి కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కానింగ్ సెంటర్లను కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆసుపత్రిలో మహిళల ఆరోగ్య రక్షణ కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సదుపాయాలను పెంచడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు పొందవచ్చునని తెలిపారు కొత్తగా ప్రారంభించిన స్కానింగ్ మహిళలు ఇతర పేషెంట్ లు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా స్థానికంగానే పరీక్షలు చేయించుకునే అవకాశం కలుగుతుందన్నారు అలాగే హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ మహిళల ఆరోగ్య రక్షణలో ఎంతో కీలకమని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వివరించారు ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖ కేన్సర్ సర్వైకల్ క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను ముందుగానే నివారించవచ్చునని తెలిపారు ముఖ్యంగా యువతులు మహిళలు ఈ వ్యాక్సిన్ గురించి అవగాహన పెంచుకుని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అత్యాధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరారు.

ఈ కార్యక్రమంలో మెట్పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ కుమార్ కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ మహమ్మద్ షాహిద్ ఉల్ అహ్మద్ పలువురు కౌన్సిలర్లు వివిధ హోదాల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణం నిలిపిన హనుమాన్ దీక్ష స్వామి..



మెట్ పల్లి మార్చి 12 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణంలో మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణగా ఒక యువకుడు అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణాన్ని కాపాడారు మెట్ పల్లి పట్టణంలోని తిరుమల నర్సింగ్ హోమ్ లో చికిత్స పొందుతున్న లక్ష్మీ అనే మహిళకు అత్యవసర చికిత్స కోసం ఏ పాజిటివ్ రక్తం అవసరమైంది దీంతో పేషెంట్ కుటుంబ సభ్యులు రక్తదాత కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ను సంప్రదించారు ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ఆక్టివ్ బ్లడ్ డోనర్ కర్నాల గౌతమ్ స్వామికి సమాచారం అందించగా ఆయన వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కు చేరుకుని రక్తదానం చేశారు తీవ్రమైన ఎండలో హనుమాన్ దీక్షలో ఉండి కూడా అత్యవసరం అని తెలుసుకున్న వెంటనే స్పందించి రక్తదానం చేయడం అందరినీ అభినందించేటట్లు చేసింది.

ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ యువజన సంఘాల సభ్యులు పేషెంట్ బంధువులు స్నేహితులు కర్నాల గౌతమ్ సేవాభావాన్ని ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఒక ప్రాణాన్ని కాపాడిన గౌతమ్ సేవా స్ఫూర్తి యువతకు ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

# రామన్నగూడ గొల్లగూడ గ్రామాల్లో పశువులకు టీకాలు

- గాలి కుంటు వ్యాధి నివారణకు అవగాహన



చేవెళ్ల, మార్చి12(వుదయం): చేవెళ్ల మున్సిపల్ పరిధిలో పశువుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపడుతూ గురువారం గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు.రామన్నగూడ వార్డు మరియు గొల్లగూడ గ్రామాల్లో పశువులకు టీకాలు వేస్తూ రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆలూర్ పశువైద్యాధికారి డాక్టర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... పశువులను గాలి కుంటు వంటి అంటువ్యాధుల నుంచి రక్షించేందుకు టీకాలు అత్యంత అవసరమని తెలిపారు. రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వెంకటయ్య, శ్రీనివాస్, సీహెచ్ శ్రీధర్ రెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొని టీకాల ప్రక్రియను నిర్వహించారు.

# విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలి...

- మండల విద్యాధికారి గంగుల నరేషం...



కోరుట్ల మార్చి 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని పియంశ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేషం 10వ తరగతి తల్లిదండ్రుల విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షలు మార్చి 14వ తేదీ నుండి ఏప్రిల్ 13వ తేదీ వరకు జరుగుతాయని పరీక్షల మధ్య గ్యాప్ రోజులలో కూడా ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తామని విద్యార్థులు తరగతులకు హాజరయ్యే విధంగా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని ప్రతి 10వ తరగతి సెంటర్ నందు విద్యార్థులకు ఫర్నిచర్ త్రాగునీరు హెల్త్ సిబ్బంది అందుబాటులో ఉంటారని విద్యార్థులు పరీక్షల సమయంలో ప్రణాళిక బద్ధంగా చదివే విధంగా శారీరక ఆరోగ్యం కలిగి ఉండడానికి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఇవ్వాలని జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచాలని ఒత్తిడికి దూరంగా ఉండే విధంగా తల్లిదండ్రులు చూడాలన్నారు ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి గంగాధర్ ఉపాధ్యాయులు సంతోష్ సుమలత అరుణ నాగరాజు సిఆర్పిలు పి గంగాధర్ జ్యోతి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,**

**మధిర మార్చ్ 12, వుదయం ప్రతినిధి,**

సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం స్థానిక బోడెపుడి భవన్ నందు జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో మొక్కజొన్న పంట ఇప్పటికే చేతికి వచ్చింది.ఆరు కాలమ్స్ శ్రమించిన మొక్కజొన్న రైతు తక్కువ ధరలకే ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి ఖమ్మం జిల్లాలో అత్యధికంగా సాగు చేసిన మొక్కజొన్న పంట కొనుగోలు కోసం కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. రైతులకు అందించాల్సిన పంట సహాయాన్ని కాలం గడిచిపోయినప్పటికీ అందించడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం రైతు సంక్షేమం గురించిఆలోచించకుండా రోజువారి రాజకీయాల్లో మంత్రులు ఎవరికి వారు బిజీగా ఉన్నారని అన్నారు.

ప్రభుత్వం రైతాంగం పై పేద ప్రజలపై యుద్ధం ప్రకటించినట్లు కనపడుతోందని అన్నారు.యూరియా అందించడంలోనూ రుణమాఫీ చేయడంలోనూ పంట సహాయము అందించడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల




ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు,దివెల వీరయ్య మంద సైదులు,డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య,కిలారి సురేష్,పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, ఎర్రుపాలెం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్,ఓట్ల శంకర్రావు, బంధం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**క్రమశిక్షణ దాతృత్వం ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం**

**మహాదేవపూర్ లో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ**

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు**

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 12(వుదయం జిల్లా ప్రతినిధి):**

ముస్లిం ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అన్నారు. మహాదేవపూర్ మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ హసీనాబానో అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం అందించే రంజాన్ తోఫా ను ముస్లిం కుటుంబాలకు పంపిణీ చేసే కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి, మదీనా కమిటీ అధ్యక్షులు తాజావుద్దీన్, ముజాహిద్ ఖాన్ లతో కలిసి ముస్లిం ప్రజలకు రంజాన్ కానుకలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని దానిలో భాగంగానే ముస్లిం ప్రజలకు రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం తరఫున కానుకలను అందించడం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు నేడు మహాదేవపూర్ లో దాదాపు 300 మందికి రంజాన్ తోఫాలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని ఆయన అన్నారు.మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని,ద్వేషాన్ని రూపు మాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కల్పన, ఉప సర్పంచ్ శ్రీజ సంతోష్, తోపాటు పలువురు మైనార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# ఫోటో ఎగ్జిబిషన్‌ను వీక్షించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



**జయశంకర్ భూపాలపల్లి మార్చి 12(వుదయం జిల్లా ప్రతినిధి):**

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వీక్షించారు గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాలులో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో డిపిఆర్ఓ శీలం. శ్రీనివాసరావు ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వీక్షించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను వారు పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించేలా ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం పట్ల డిపిఆర్ఓ శ్రీనివాసరావు ను, ఫోటోగ్రాఫర్ రంజిత్ ను, సిబ్బంది పి శ్రీనివాస్ ను, ప్రవీణ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన

## మున్సిపల్ చైర్ పర్సన్ సుజాత రామనాథం



**మధిర మార్చి 12, వుదయం ప్రతినిధి,**

ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కని ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయంలో మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాదం దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజా సంక్షేమ పథకాల అమలు, పట్టణంలో చేపడుతున్న వివిధ పనుల గురించి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామరాజు వివరించారు. పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.మధిర పట్టణ అభివృద్ధికి అవసరమైన మరిన్ని నిధులు,మౌలిక సదుపాయాలపై కూడా చర్చించినట్లు తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కూడా మధిర అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు.

# పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి:డీఈవో



**సూర్యాపేట మార్చి 12(వుదయం) :**

సూర్యాపేట జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ తెలిపారు.సూర్యాపేట జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ తెలిపారు. రాష్ట్రంలోనే టాప్ 10లో నిలిచేందుకు కృషి చేస్తున్నామని ఇప్పటికే కలెక్టర్ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అనేక మీటింగ్ లు పెట్టి సూచించారని తెలిపారు. ఈ నెల 14 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం అవుతాయని విద్యార్థులు ఎవరు భయభ్రాంతులకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని, ఎక్కడ లోటుపాట్లు తలెత్తకుండా, మాస్ కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా కట్టదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి లో ఘనంగా వరల్డ్ కిడ్నీ డే




**జయశంకర్ భూపాలపల్లి మార్చి 12(వుదయం జిల్లా ప్రతినిధి):**

మహాదేవపూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ విద్యావతి ఆధ్వర్యంలో గురువారం వరల్డ్ కిడ్నీ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం సూపరింటెండెంట్ విద్యావతి మాట్లాడుతూ భారతదేశంలో కిడ్నీ వ్యాధి చాలా సాధారణమైందని, ప్రతి సంవత్సరం సుమారు రెండు లక్షల మంది కిడ్నీ వైఫల్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. అవగాహన రాహిత్యం వల్ల ప్రజలు కిడ్నీ వైఫల్యానికి గురవుతున్నారని ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులకు అవగాహన కల్పించారు. రోగులు మూత్రపిండాల వైఫల్యానికి గురైతే డయాలసిస్ లేదా కిడ్నీ మార్పిడిని చేయించుకోవాల్సిన అవసరం వస్తుందని అన్నారు. ఆస్పత్రిలో ప్రతి నెల 25 మంది రోగులకు డయాలసిస్ నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అంతే కాకుండా ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.మూత్రపిండల వ్యాధికి మధుమేహం, అధిక రక్తపోటు, నొప్పి నివారణ మందులను, స్థానిక ఔషధాలను వాడటం, వృద్ధుల వయస్సు, మూత్రపిండాల్లో రాళ్లు, ఊబకాయం వంటివి ప్రమాద కారకంగా నిలుస్తున్నాయన్నారు. మూత్రపిండాల వ్యాధికి ఎటువంటి లక్షణాలు ఉండకపోవచ్చు కానీ ముందుగా పరీక్షలు నిర్వహించుకొని గుర్తించడం ఎంతో ఉత్తమమని ఆమె అన్నారు. మూత్రపిండాల పనితీరును అంచనా వేయడానికి యూరిన్ అల్బుమిన్, క్రియాటినైన్ రక్త సాధారణ పరీక్షలను నిర్వహించి తెలుసుకోవచ్చు అన్నా రు. చికిత్సకు ముందుగా గుర్తించడం ఎంతో ముఖ్యమని అని ఆమె వివరించారు. అందరికీ కిడ్నీ వైఫల్యంపై అవగాహన కల్పించడమే తమ ప్రధాన నినాదమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు భార్గవి,హెడ్ నర్సెస్ వినయ్ కుమారి,బాలామని ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ఫోటో ఎగ్జిబిషన్‌ను వీక్షించిన సర్పంచ్ లు

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 12(వుదయం జిల్లా ప్రతినిధి):**

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ఫోటో ఎగ్జిబిషన్ లో ఫోటోలను చూస్తూ తమ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ఆదర్శవంత గ్రామాలుగా తీర్చిదిద్దుకుందాం అంటూ మహాదేవపూర్ మండల అన్నారం, ఎలికేశ్వరం గ్రామాల సర్పంచ్ లు అనుకున్నట్లు ఫోటోలను వీక్షించారు,

గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాలులో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో డిపిఆర్ఓ శీలం.శ్రీనివాసరావు ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు దానిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ లో మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామ సర్పంచ్ నీర్ల ప్రభాకర్, ఎలికేశ్వరం గ్రామ సర్పంచ్ రాజయ్య లు ఫోటోలను పరిశీలించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జరిగే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చించుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో తమ గ్రామాలను సైతం అభివృద్ధి బాటలో ముందు ఉంచేందుకు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ఆదర్శవంత గ్రామాలుగా తీర్చిదిద్దుకుందాం అంటూ చర్చించుకుంటూ ఫోటో ఎగ్జిబిషన్ లో ఫోటోలను వీక్షించారు అని తెలిసింది.



# ఆకస్మిక తనిఖీ



**మధిర మార్చి 12, వుదయం ప్రతినిధి,**

మధిర మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగముగా గురువారం మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ మధిర మునిసిపల్ పరిధిలో గల పలు హోటల్లు మరియు రెస్టారెంట్లలో తనిఖీ చేసి నిర్వాహకులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఆహార పదార్థాలు పై ఈగలు వాలాకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని,నిల్వ ఉన్న ఆహార పదార్థాలు వాడరాదన్నారు. లేనిచో చట్టపరమైన చర్యలకు భాద్యులు అవుతారని సూచించారు. పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్లను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండాలని ఏజెన్సీ వాళ్లకు ఆదేశించడం జరిగింది.కమీషనర్ తో మేనేజర్ ఉదయ్ కుమార్,శానిటరీ ఇన్స్పెక్టర్ శివ కృష్ణ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యాధి నివారణకుటీకాలు

**టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ రాజు**

**ఖానాపురం, మార్చి 12 (వుదయం ప్రతినిధి):**



మండలంలో రాగంపేట గ్రామంలోని రైతులకు సంబంధించిన పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకాలను గోపాలమిత్ర ఆధ్వర్యంలో వేసే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఎలగందుల రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రైతులు ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంలోని ఉన్న రైతులకు సంబంధించిన పశువులన్నిటికి గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకాలను వేయించుకోవాలని గ్రామ రైతులు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కావటి రమేష్, వార్డు సభ్యుడు గొడ్డేటి రాంబాబు, మాజీ ఉప సర్పంచ్ మీసం రవీందర్, నాయకులు పల్లెపాటి సీతారామరావు, దుగ్యాల రాజేశ్వరరావు, ఎల్లయ్య, గోపాలమిత్ర నరసింహ చారి, గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలకు సిద్ధం



**మండల విద్యాశాఖ అధికారి చరణ్ సింగ్**

**ఖానాపురం, మార్చి 12 (వుదయం ప్రతినిధి):**

ఈనెల 14 నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలు విద్యార్థులు రాయడానికి పరీక్షా కేంద్రాన్ని సిద్ధం చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎం చరణ్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని బుధరావుపేట గ్రామ శివారు మోడల్ స్కూల్లో 221 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయడానికి అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు తెలుపుతూ అశోక్ నగర్, కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల, దబీర్ పేట హై స్కూల్ విద్యార్థులు 50 మంది విద్యార్థులు నర్సంపేట ప్రభుత్వ పాఠశాలలోని పరీక్షలు రాస్తారని తెలుపుతూ, విద్యార్థులు పరీక్షలు రాసేటప్పుడు ఎలాంటి భయాందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు మంచిగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాలోని మండలాన్ని మొదటి స్థానంలో నిలపాలని విద్యార్థులకు ఎంఈఓ తెలిపారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**గ్రామ సర్పంచ్ దానసరి సురేష్**

**ఖానాపురం, మార్చి 12 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని దబిర్ పేట గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే వవిద్యార్థులు పరీక్షలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి భయాందోళన చెందకుండా విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్షలు బాగా రాసి 10/10 జీపీఏను సాధించి ఉపాధ్యాయులకు పాఠశాలకు గ్రామానికి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సర్పంచ్ దానసరి సురేష్ తెలిపారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులందరికీ పరీక్ష ప్యాడ్లు పెన్నులు పెన్సిలు తదితర పరీక్షల సామాగ్రిని సర్పంచ్ ఉచితంగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్క మృతితో దుఃఖంలోనూ పరీక్ష రాసిన చెల్లెలు



**మధిర మార్చి 12, వుదయం ప్రతినిధి,**

అక్క మరణంతో తీవ్ర దుఃఖంలో మునిగిపోయినా తన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షకు హాజరైన ఓ విద్యార్థిని మనసును కదిలించే ఘటన మధిరలోచోటు చేసుకుంది.మధిర ప్రాంతానికి చెందిన చంద్ర హాసిని అనే విద్యార్థిని ఖమ్మంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు రాస్తోంది. అయితే బుధవారం మధిర సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె అక్క శరణ్య దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయింది.అక్క ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.అయినప్పటికీ తన విద్యను ఆపకూడదనే సంకల్పంతో, కన్నీళ్లు ఆపుకుంటూ చంద్ర హాసిని పరీక్షా కేంద్రానికి వెళ్లి ఇంటర్ ఫస్ట్ ఇయర్ కెమిస్ట్రీ పరీక్షను రాసింది.తీవ్ర మనోవేదన మధ్య కూడా ధైర్యంగా పరీక్ష రాసిన హాసిని పరిస్థితి అక్కడున్న వారందరినీ కదిలించింది.ఆమె పట్టుదల, ధైర్యాన్ని పలువురు అభినందించారు. అక్కను కోల్పోయిన దుఃఖంలోనూ భవిష్యత్తు కోసం పరీక్ష రాసిన ఈ విద్యార్థిని ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# మృతి చెందిన శరణ్యకు నివాళులర్పించిన సిపిఎం బృందం



**మధిర మార్చి 12, వుదయం ప్రతినిధి,**

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పొన్నం వెంకటేశ్వరరావు మడుపల్లి గోపాలరావు మరియు ఇతర నాయకులు బృందం ఇల్లందులపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాస్తూ మరణించిన స్వర్గం శరణ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు వాళ్ళ కుటుంబ సభ్యులను ఓదార్చారు. చేతికి అంది వచ్చిన కూతురు ఇలా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ప్రజలందరినీ కలిచివేసిందని అన్నారు. శీలం నరసింహారావు, మందా సైదులు,పడకంటి మురళి మరి ఇతర నాయకులు నివాళులర్పించారు.

# జీపీ కార్మికులకు షూస్ పంపిణీ

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 12 (వుదయం జిల్లా ప్రతినిధి)**

మహాదేవపూర్ మండలం కుదురుపల్లి గ్రామపంచాయతీ 8వ వార్డు సభ్యుడు గోగుల నాగేందర్ గురువారం గ్రామ పంచాయతీ కార్మికులకు షూస్ మరియు గ్లోవ్స్ లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా గోగుల నాగేందర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు పొద్దున లేవగానే గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతారని అన్నారు. ప్రజలు ఇండ్లను శుభ్రం చేసుకుంటారు కానీ గ్రామ పంచాయితీ కార్మికులు గ్రామంలో ఉన్న చెత్త, చెదారం ఊడ్చి గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు ఉన్నారు.

# గణతంత్ర వేడుకల్లో సత్తా చాటిన వరంగల్ విద్యార్థి

## – ఎన్.సి.సి కార్యాలయంలో దాసరిరాకేష్‌కు ఘన సన్మానం

**వరంగల్ టౌన్, మార్చి 12 (వుదయం ప్రతినిధి) :**

దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని వరంగల్ జిల్లా కీర్తిని జాతీయ స్థాయిలో చాటిన వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థి జి. రాకేష్‌ను వరంగల్‌లోని ఎన్.సి.సి (NCC) కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. గర్వకారణం: కల్నల్ పి.పి. కిషోర్ ఈ సందర్భంగా 1వ తెలంగాణ సి.టి.ఆర్ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ పి.పి. కిషోర్ మాట్లాడుతూ, దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వంటి ప్రముఖుల సమక్షంలో జరిగిన ప్రతిష్ఠాత్మక వేడుకల్లో పాల్గొనడం సాధారణ విషయం కాదని, ఇది జిల్లాకే గర్వకారణమని కొనియాడారు. కఠోర శ్రమ, క్రమశిక్షణతోనే ఇలాంటి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. దాసరి రాకేష్‌ను శాలువాతో సత్కరించి, అభినందన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్నల్ కిషోర్‌తో పాటు సీనియర్ జె.సి.ఓ మహమ్మద్ ఆరీఫ్, సి.టి.ఓ పవన్ కళ్యాణ్, ఎన్.సి.సి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దాసరి రాకేష్ సాధించిన ఈ విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో అతను మరిన్ని శిఖరాలను అధిరోహించాలని అతిథులు ఆకాంక్షించారు.



# జయరాం తండా లో మినరల్ వాటర్ ప్రారంభోత్సవం

**రాయపర్తి వుదయం ప్రతినిధి:**




మండలం జయరాంతండా గ్రామం లో కె వి కె యూనివర్సిటీ మామునూరు వారి ఆధ్వర్యంలో జయరాం తండాలో మినరల్ వాటర్ ప్రారంభించారు. దీనికి తండావాసులు స్వాగతం పలికారు అనేక సంవత్సరాల నుండి తండావాసులు బోరు నీళ్లు తాగడం వలన అనేకమైన ఇబ్బందులు పడుతున్నారు మినరల్ వాటర్ వలన తండావాసులు ఆరోగ్యంగా ఉండాలని కె వి కె యూనివర్సిటీ ద్వారా ప్రజలకు సహకారం అందించాలని లక్ష్యంగా వారు వాటర్ ప్లాంట్ ను నిర్మించారు.

దీనికి తండా నాయకులు సర్పంచు గుగులోతు రమేష్ అదే విధంగా ముఖ్య నాయకులు బానోతు వెంకన్న, గుగులోతు వెంకన్న, జగన్, నరసింహ, అరుణ్ నాయక్, గుగులోతు సింగ్య, భూపాల్ , బాలరాజు,తండావాసులు అందరూ కలిసి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగింది దీనికి కెవికె యూనివర్సిటీకి తండావాసులు అభినందనలు తెలిపారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన జడ్పీ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు

**కోదాడ, మార్చి 12 (వుదయం):**

కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు అనహా ఫాతిమా (8వ తరగతి), పి. హర్ష కుమార్ (9వ తరగతి)లను, వారికి మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయులు కె. రవి, కె. కరుణలను మండల విద్యాధికారి ఎం.డి. సలీం షరీఫ్ అభినందించారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## పరీక్షల సమయంలో ఆందోళన చెందవద్దు

**జన్నారం,మార్చ్12(వుదయం విలేకరి)**

ఈ నెల 14 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు ఎలాంటి ఆందోళన చెందకుండా పరీక్షలు రాయాలని ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు పందిరి మనీష్ విద్యార్థులకు సూచించారు.గురువారం రోజున ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి భయబ్రాంతులకు గురికాకుండా బాగా చదువుకొని పరీక్షలు రాయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రెసిడెంట్ గుర్రపు రిశ్వంత్,విద్యార్థులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ ఈఓ ను నియమించాలి

**జన్నారం,మార్చ్12(వుదయం విలేకరి)**

జన్నారం మండల పొన్కల్ మేజర్ గ్రామ పంచాయతీకి రెగ్యులర్ ఈవో ను నియమించాలని వార్డ్ సభ్యుడు ముడుగు ప్రవీణ్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పొనకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పదవి దాదాపు గత 4 సం నుండి ఇంచార్జి ఈఓ వుండటం వాళ్ళ అనుభవం ఉన్న మరియు రెగ్యులర్ ఈఓ ను ఏర్పాటు చెయ్యాలని, దాని ద్వారా గ్రామ పంచాయతీ అభివృద్ధి కీ మార్గం సుగమం అవుతుందన్నారు.పొన్కల్ గ్రామ పంచాయతీ లో సుమారు 10వేల మంది ప్రజలు ఉన్నట్లు వారి యొక్క ప్రయోజనం దృష్టి లో ఉంచుకొని వారి సౌకర్యార్థం రెగ్యులర్ ఈఓ ను ఏర్పాటు చెయ్యాలని ఆయన జిల్లా అధికారులను ఈ సందర్భంగా కోరారు.

## పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**జన్నారం, మార్చ్ 12(వుదయం విలేఖరి)**


జన్నారం మండలం చింతగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని గురువారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుతారి సుమలత వినయ్ కుమార్, కార్య దర్శి కళ్లెం రాజన్న, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు శ్రీ మంతం

**చొప్పదండి మార్చి 12 (వుదయం ప్రతినిధి)**

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల వెదురుగట్ట గ్రామం లోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు శ్రీ మంతం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పెంచాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోగల ఆరు సంవత్సరాల పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులలో పోషకహర లోపాన్ని తగ్గించడం, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరుచడం, సమగ్ర శిశు అభివృద్ధి సేవల ఐసిడిస్ లో బాగాంగా పౌష్టికహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలను అందించడం ద్వారా పిల్లల ఆరోగ్య కరమైన ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలు కృషి చేస్తున్నాయన్నారు.అంగన్వాడీ కేంద్రంలో మూడు సంవత్సరాల లోపు పిల్లలకు అక్షరాబ్యాసం చేశారు. గర్భిణీ మహిళలకు పండ్లు, స్విట్స్ పంపిణి చేశారు. తదనంతరంఈ కేంద్రంలో అంగన్వాడీ లెవల్ మ్యానటరింగ్ సపోర్ట్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ చైర్మన్ గా గ్రామ సర్పంచ్ పెంచాల శ్రీనివాస్, సభ్యులుగా మారం సమత, మారం ఐలయ్య, కొమ్ము సుజాత లను నియమించారు. ఎన్ మ్ లక్ష్మి, సిడిపిఓ నర్సింగ్ రాణి, గ్రామ కార్యదర్శి శిరీష్, సూపర్ వైజర్ నశ్రత్, ఆశ వర్కర్ మంజుల అంగన్వాడీ టీచర్స్ గుల్లపెల్లి రమ దేవి, చిలుక లక్ష్మి నర్సమ్మలతో పాటు తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# అంతిమయాత్రలో పాడే మోసిన షబ్బీర్ అలీ

**కామారెడ్డి, మార్చి 12 (వుదయం):**

రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన మాజీ జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి అంతిమయాత్రలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని తన మానవత్వాన్ని చాటుకున్నారు. మోహన్ రెడ్డి చివరి మజిలీలో షబ్బీర్ అలీ వారి నివాసానికి చేరుకుని భౌతికకాయంపై పూలగుచ్చం ఉంచి నివాళులర్పించారు. శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో షబ్బీర్ అలీ స్వయంగా పాడే మోసి తన ముఖ్య అనుచరుడి పట్ల ఉన్న ఆత్మీయతను, అనుబంధాన్ని చాటుకున్నారు. అందరితో కలిసి నడుస్తూ చివరి యాత్రలో పాల్గొనడం అక్కడున్న వారిని భావోద్వేగానికి గురి చేసింది. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, మోహన్ రెడ్డి పార్టీకి నిబద్ధతతో పని చేసిన మంచి నాయకుడు. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా తీరని లోటు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ నేను అండగా ఉంటాను" అని తెలిపారు.

## వివాహ వేడుకల్లో మాజీ శాసనసభ్యులు

**పెద్దపల్లి మార్చి 12 (వుదయం ప్రతినిధి)**

ఈరోజు మంచిర్యాల్ లోని MNR గార్డెన్స్, కాల్వ శ్రీరాంపూర్ లోని KNG గార్డెన్స్, కరీంనగర్ లోని మహాలక్ష్మి గార్డెన్స్, V కన్వెన్షన్, శుభం గార్డెన్స్ లో నిర్వహించిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా నూతన దంపతులు ఆనందంగా, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో నిండిన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు.వారి వెంట BRS నాయకులు ఉన్నారు.



## ప్రశాంతంగా ఇంటర్ పరీక్ష

**పెద్దపల్లి, మార్చి12 (వుదయం ప్రతినిధి)**

జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు పదకొండవ రోజు గురువారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. పదకొండవ రోజు ఇంటర్ మొదటి సంవత్సరం కెమిస్ట్రీ / కామర్స్ భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (4999) మంది హాజరు కావాల్సి ఉండగా, (4845) మంది హాజరు కాగా,(154) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 96 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎర్రబెల్లి స్వర్ణను సన్మానించిన మహ్మద్ అంకుస్

**హనుమకొండ, మార్చి 12 (వుదయం ప్రతినిధి):**

మహిళల శక్తివంతమైన భాగస్వామ్యంతో తెలంగాణ రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో మహిళ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణను హనుమకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అంకుస్ శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రబెల్లి స్వర్ణ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ మరింత అభివృద్ధి చెందుతూ మహిళలకు రాజకీయాల్లో పెద్దపీట వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళల హక్కులు, సంక్షేమం, సాధికారత కోసం మహిళా కాంగ్రెస్ బలంగా పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు రహమతుల్లా మహమ్మద్ కూడా పాల్గొని ఎర్రబెల్లి స్వర్ణ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ మరింత విస్తరించి, మహిళల అభివృద్ధి కోసం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.



## చీఫ్ సెక్రటరీకి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ వినతి

**హైదరాబాద్, మార్చి 12 (వుదయం ప్రతినిధి):**

జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఆరోగ్య హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యు జె) ప్రతినిధులు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు ను కలిసి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆరోగ్య భద్రత కల్పించే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని వారు కోరారు. జర్నలిస్టులు సమాజానికి సేవలందిస్తున్న నేపథ్యంలో వారికి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని ప్రతినిధులు వివరించారు. టి డబ్ల్యూ జె ఎఫ్ యాక్టింగ్ ప్రెసిడెంట్ పి. రాంచందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షుడు బి. రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శులు బి. జగదీశ్వర్, గండ్ర నవీన్, బి. దామోదర్ పాల్గొన్నారు. హెచ్ యు జె అధ్యక్షుడు బి. అరుణ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాయకులు క్రాంతి హాజరయ్యారు.



# చేయూతనందించాలంటూ తల్లిదండ్రుల వేడుకోలు



**జైపూర్, మార్చి 12 (వుదయం విలేకరి )**

మంచిర్యాల జిల్లా ఇందారం గ్రామానికి చెందిన యువకుడు చుంచుల సాయి వినయ్ కి మెదడులో రక్తస్రావం అయ్యి హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చావు, బతుకు మధ్య పోరాడుతున్నాడు.సాయి వినయ్ చికిత్స కొరకు దాదాపు 30 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుంది అని వైద్యులు చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో తల్లి దండ్రులు ఉన్నారు.సాయి వినయ్ తండ్రి ఇందారం ఓసీపీలో కాంట్రాక్టు ప్రాతిపదికన ఒప్పంద పద్ధతిలో డ్రైవర్ గా పనిచేస్తున్నారు. ఇంత డబ్బు తీసుకొచ్చి వైద్యం చేయించుకునే పరిస్థితిలో మేము లేము అని, ఎవరైనా దాతలు ముందుకు వచ్చి మా అబ్బాయి చికిత్సకు అయ్యే ఖర్చు సహాయం చేయాలని వేడుకుంటున్నారు.నెంబర్లకు 7075922592,8374030680ఫోన్ పే గాని గూగుల్ పే కానీ చేసి సహకరించగలరని ఆశిస్తున్నామని, మీరు చేసిన సహాయం జన్మజన్మలకు మర్చిపోమని, మీ సహాయంతో మా అబ్బాయి ప్రాణాన్ని కాపాడాలని ప్రాధేయ పడుతున్నారు.

# అక్రమ కేసులు పెట్టి కాంగ్రెస్ అడ్డుకోలేదు



**వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి**

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మాపైన అక్రమకేసులు పెట్టి ఇబ్బంది పెట్టే రకంగా ప్రవర్తిస్తేఊరుకునే ప్రసక్తేలేదనిహెచ్చరించారు బిఆర్ఎస్ పార్టీకొండపాకమండలాధ్యక్షులు నూనె కుమార్ యాదవ్. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎలక్షన్లలో నాతోపాటు, మా పార్టీలోని కొంతమంది నాయకుల పైన సంబంధంలేని విషయాలలో కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయించారని, అట్టి కేసుల విషయంలో మాట్లాడడానికి గురువారం రోజు కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ కు వచ్చిన సందర్భంగా బీఆరెస్ ఎస్సీ సేల్ అధ్యక్షులు పల్లె బాబు,సంతోష్, రాజులతో కలిసి అయన మాట్లాడుతూప్రజలకు ఇచ్చిన హామీలనెరవేర్చమనిఅడిగినందుకు కేసులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దాకా ప్రజల పక్షాన పోరాడుతూ, అడుగడుగునా నిలదీస్తాం అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 420 హామీలు, ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని దొంగహామీలుఇచ్చిఅధికారంలోకి వచ్చాక, ఇచ్చిన హామీలు నెరవేర్చమని అడిగినందుకుమాపైకేసులుపెడుతున్నారన్నారు. నిరంతరం తెలంగాణ ప్రజల బాగు కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం మా ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం



**జన్నారం,మార్చ్12(వుదయం విలేకరి)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక ఉచిత వైద్యం శిబిరాన్ని ప్రారంభించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో మంచిర్యాల జిల్లాకు చెందిన స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ అలివేణి, కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ శిల్ప, కీళ్లు, ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ ప్రవీణ్, విద్యాసాగర్, జనరల్ ఎండి సాయి పవన్, పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ స్వాతి లు పలువురికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాల్లు డాక్టర్ ఉమ శ్రీ,డాక్టర్ లక్ష్మీ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంజన్న ఆశీర్వాద యాత్రకు తరలిరండి

**కరీంనగర్, మార్చి 12 (వుదయం ప్రతినిధి):**

భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈనెల 14న చేపట్టనున్న కొండగట్టు అంజన్న స్వామి ఆశీర్వాద పాదయాత్రలో కార్మికులంతా పాల్గొనాలని ఉమ్మడి జిల్లా కార్మిక జేఏసీ చైర్మన్ చాడ ఆనంద్ కోరారు . ఈ మేరకు గురువారం చాడఆనంద్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 14వ తేదీ శనివారం ఉదయం 7 గంటలకు కరీంనగర్ చైతన్యపురిలో గల మహాశక్తి ఆలయం వద్ద నుండి ఘనంగా ప్రారంభమై కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం వరకు



జరుగనున్న ఈ పాదయాత్రలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ పాదయాత్ర ద్వారా కార్మికుల ఐక్యత మరింత బలపడటంతో పాటు సామాజిక చైతన్యం పెంపొందించి ప్రజా సమస్యలపై అవగాహన పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్మికులు పాదయాత్రకు మద్దతు తెలుపుతూ కొండగట్టు ఆంజనేయ స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. కరీంనగర్ పట్టణంలో ఉన్న కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ఉదయం మహాశక్తి ఆలయం వద్దకు చేరుకోవాలని, అలాగే మిగతా మండలాలు, గ్రామాలలో ఉన్న కార్మిక నాయకులు పాదయాత్రకు మార్గమధ్యంలో స్వాగతం పలుకుతూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.



## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు


**లక్షెట్టిపేట్, మార్చి 12 (వుదయం ప్రతినిధి):**

పశు వైద్యశాల ఆధ్వర్యంలో పట్టణంలోని 13వ వార్డులో గురువారం ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ సుమారు 150 టీకాలను పశువులకు వేసినట్లు పశు వైద్యశాల అసిస్టెంట్ గంగా మల్లు తెలిపారు. గాలికుంటు టీకాలు వేయటం వలన పశువులు బలంగా ఉండటంతో పాటు పాడి పశువులు అయితే మరింత సురక్షితంగా ఉంటాయన్నారు. ఎటువంటి వ్యాధులు రాకుండా ఈ టీక నిరోధిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఓఎస్ ఎజాస్ అలీ పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో గ్రామాలు అభివృద్ధి

**కామారెడ్డి, మార్చి 12 (వుదయం):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడంతో పాటు గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధి కోసం "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కింద 99 రోజుల కార్యచరణ ప్రణాళికను అమలు చేస్తోందని ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు. గురువారం కామారెడ్డి పట్టణంలోని కళాభారతిలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అవగాహన సదస్సులో షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, వివిధ విభాగాల జిల్లా అధికారులు, నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు ఈ సందర్భంగా ప్రభుత్వ 99 రోజుల కార్యచరణ ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు, అధికారులకు విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను తీసుకు వచ్చిందని చెప్పారు. ప్రభుత్వ పథకాలు నిజంగా ప్రజలకు చేరాలంటే గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ లక్ష్యాలు, కార్యాచరణ విధానం గురించి



స్పష్టమైన అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ 99 రోజుల కార్యచరణ ప్రణాళికను విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని షబ్బీర్ అలీ పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించి అభివృద్ధి ఫలాలను ప్రతి కుటుంబానికి చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్, అధికారులు, మున్సిపల్ చైర్పర్సన్‌లు, కౌన్సిలర్లు, సర్పంచులు, పాల్గొన్నారు.



## 9వ వార్డులో మెగా హెల్త్ క్యాంపు

**పెద్దపల్లి మార్చి 12 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు 9వ వార్డులో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు ఈకార్యక్రమనికి ముఖ్యఅతిథిగా చైర్మన్ నూగిల్ల మల్లయ్య పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ఈరోజు 9వ వార్డులో ఆరుగురు స్పెషలిస్ట్ డాక్టర్లతో క్యాంపు ఏర్పాటు చెయ్యడం సంతోషం అని 9వ వార్డ్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అలాగే పెద్దపల్లి పట్టణంలో మన ప్రభుత్వ హాస్పిటలో జిల్లా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే జన్న సహకారంతో కార్పొరేట్ హాస్పిటల్ దీటుగా అన్ని రకాల వైద్య పరీక్షలు, ఆపరేషన్లు మరియు అధిక సంఖ్యలో ప్రసవలు జరుగుతున్నాయని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు అనంతరం చైర్మన్ మరియు కౌన్సిలర్లను DMHO ప్రమోద్ శాలువలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో DMHO ప్రమోద్, కౌన్సిలర్లు నాదీమ్, తూముల లత సుభాష్, నల్లాల పద్మ సురేష్, ANM లు, ఆశ వర్కర్లు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# సాదాసీదాగా మున్సిపల్ సమావేశం



**లక్షెట్టిపేట్, వుదయం:**

మున్సిపల్ సాధారణ సమావేశం సాదాసీదాగా గురువారం చైర్‌పర్సన్ దొంత అంజలి నర్సయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. మున్సిపల్ ఆదాయం గురించి, సిబ్బంది జీతాభత్యాల గురించి, పట్టణంలోని స్థానిక కరీంనగర్ చౌరస్తాలో గల మేకల మండీలా నుంచి వచ్చే ఆదాయం గురించి పలువురు కౌన్సిలర్లు చైర్ పర్సన్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఉత్కూర్ చౌరస్తా లో గురువారం జరిగే సంతా వలన కలిగి ఇబ్బందుల గురించి చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ వచ్చే బడ్జెట్ ప్రతిపాదన సమావేశంలో సభ్యులకు ఎలాంటి అనుమానాలు ఉన్న కూడా అప్పటి పరిస్థితిని బట్టి నిర్ణయాలు చేద్దామని, పాల అభివృద్ధికి సభ్యులందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మోత్కూరి రాజేశ్వరి వెంకటస్వామి గౌడ్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందేలా ప్రజా ప్రతినిధులు పని చేయాలి..

## రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి వర్యులు నలమాద ఉత్తమ కుమార్ రెడ్డి

## శిక్షణ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలి

## గ్రామ పంచాయతీ నిధులను ప్రణాళిక బద్ధంగా వినియోగించాలి

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, జిల్లా కలెక్టర్

**సూర్యాపేట, వుదయం**

గురువారం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక రవి ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, మునిసిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ లు, ఇతర ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని, ఎస్.పి నరసింహ, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి నలమాధ ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి, రాష్ట్ర కేబినెట్ ఆలోచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామని, ప్రజల కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన లబ్ధిదారు లకు అవి చేరేలా చూడాలని తెలిపారు. ప్రజలకు మంచి చేయాల్సిన బాధ్యత మనపై నేడు ఉందని అన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం కొంత సమయం కేటాయిస్తే క్షేత్రస్థాయిలో మంచి మార్పు కనిపిస్తుందని అన్నారు. పాలక వర్గాలు లేక గ్రామాలకు నిధులు రాలేదని, గత నెలన్నర కాలంలో పెద్ద ఎత్తున నిధులు విడుదల అయ్యాయని, మార్చి 31 లోపు మరిన్ని నిధులు విడుదల అవుతాయని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామానికి జనాభా ఆధారంగా 5 లక్షల నుంచి 60 లక్షల రూపాయల వరకు నిధులు విడుదల అయ్యాయని, ఈ నిధులు ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని అన్నారు. చట్ట పరిధిలో నిధులను సద్వినియోగం చేయాలని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా కాపలాదారుగా ఉండాలని తెలిపారు.పేద ప్రజలకు నిరంతరం మంచి చేసే విధంగా, రాజకీయాలక తీతంగా ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని, ప్రస్తుతం గెలిచిన ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి ఆ ప్రాంతాల అభివృద్ధి కోసం పని చేయాలని కోరారు. ప్రతి ప్రాంత అభివృద్ధికి పార్టీలకతీతంగా తన సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. రాబోయే వేసవిలో త్రాగునీటి సమస్య ఏ గ్రామంలో లేకుండా ఉండే విధంగా అధికారులు, నూతన ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు. గ్రామ పంచాయతీకి విడుదలైన నిధులు సద్వినియోగం అయ్యే విధంగా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో సమస్యలు కేవలం డబ్బుతో మాత్రమే పరిష్కారం కావని అన్నారు. సిసి రోడ్ల, డ్రైయిన్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టడం చాలా కీలకమని అన్నారు. గ్రామాలలో నిర్మించే నూతన రోడ్లు, డ్రైయిన్ సమయంలో అధికారులు ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ అధికంగా ఉండాలని, ఎక్కడ కూడా మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. తెలంగణలో ఈ ఖరీఫ్ సీజన్లో దేశంలో ఎక్కడ లేని విధంగా 148 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండినదని, రైతుల నుండి 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి ఒక ఖరీఫ్ పంటకే రైతులకు 20 వేల కోట్లు చెల్లించినామని, కొనుగోలు బోనస్ కింద 40 వేల కోట్లు చెల్లించినామని, ఈ రబీ సీజన్లో



90 లక్షల మెట్రిక్ తన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయుటకు లక్ష్యంగా పెట్టుకున్నామని, రాష్ట్రంలో కొత్తగా 47, 750 కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇస్తున్నామని, రేషన్ కార్డు నిరంతర ప్రక్రియని ఇంకా ఎవరికైనా రేషన్ కార్డు రాకపోతే మీ సేవలో దరఖాస్తు చేసుకుంటే అర్హతను బట్టి తెల్ల కార్డుమంజూరు చేస్తామని, సన్న బియ్యం కోసం ఒక సంవత్సరానికి 14 వేల కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందని, దేవాదుల ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలను తుంగతుర్తి నియోజకవర్గానికి తీసుకురావడానికి పనులు జరుగుతున్నవని మంత్రి ఈ సందర్భంగా అన్నారు. ప్రజలతో నిరంతరం ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉంటూ సమయస్ఫూర్తితో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని అన్నారు. నేటి శిక్షణ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు సరిగ్గా వినియోగించు కోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం చేసేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయడం కీలకమని తెలిపారు. 99 రోజుల కార్యక్రమం పై స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేడు ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులకు గుర్తింపు కార్డులు, 99 రోజుల కార్యక్రమంపై మెటీరియల్ అందించామని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు 10 థీమ్స్ లో చేపట్టే ప్రోగ్రాంలలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం, ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలైన వివిధ సంక్షేమ, అభివృద్ధి పనుల అమలు గురించి అవగాహన, పంచాయతీ, మున్సిపల్ చట్టాల గురించి కూడా శిక్షణ అందిస్తామని కలెక్టర్ తెలిపారు. నేటి శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటే క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇంటారాక్టివ్ సెషన్ లాగా నేటి శిక్షణ కార్యక్రమం ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమకు ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్, పట్టణ ప్రాంత ప్రజా ప్రతినిధులకు విధి నిర్వహణ, ప్రభుత్వ ముఖ్యమైన కార్యక్రమాలు ప్రజలకు అందించేందుకు ఉన్న నిబంధనలు విధి విధానాల గురించి తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో 99 రోజుల కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి తమ గ్రామం, మున్సిపల్ వార్డు/డివిజన్ పరిధిలో నిబంధనల ప్రకారం బాగా పనిచేసి జాతీయస్థాయిలో ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోదాడ శాసనసభ్యులు పద్మావతి రెడ్డి, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్ కె. సీతా రామారావు,జెడ్పీ సిఈఓ శిరీష, డిపిఓ యాదగిరి, సిపిఓ కిషన్, డివైఎస్ఓ వెంకట రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, సర్పంచులు, మునిసిపల్ చైర్ పర్సన్లు, వార్డు కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ -సుభాష్ చంద్రబోస్ చౌరస్తా ప్రమాదాల కేంద్రం...

## ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

**నల్లగొండ, వుదయం:**

నల్లగొండ బస్టాండ్ సమీపంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం చౌరస్తా ప్రమాదాలకు నిలయంగా మారింది. ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్సులు వాటిని పట్టించుకోకుండా రాంగ్ రూట్‌లలో యూ–టర్న్‌లు తీసుకోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఓ మహిళ కాలినడకన రోడ్డు దాటుతుండగా బ్లైండ్ స్పాట్‌లో యూ–టర్న్ తీసుకున్న ఆర్టీసీ బస్సు ఆమెపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో మహిళ అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. చౌరస్తా వద్ద ఆర్టీసీ బస్సుల రద్దీ అధికంగా ఉండటంతో రోడ్డు పరిస్థితి కూడా గుంతలుగా మారిందని స్థానికులు చెబుతున్నారు. నల్లగొండ సుందరీకరణలో భాగంగా అభివృద్ధి చేసిన ఈ చౌరస్తా ప్రస్తుతం ప్రజలకు "నరకలోకం"లా మారిందని వాహనదారులు విమర్శిస్తున్నారు.ఈ సమస్యపై పలుమార్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు అంటున్నారు. ప్రమాదాలకు కారణమవుతున్న సుభాష్ చంద్రబోస్ విగ్రహం చౌరస్తా వద్ద ట్రాఫిక్ వ్యవస్థను క్రమబద్ధీకరించి, వాహనదారులకు ఇబ్బంది లేకుండా మార్పులు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇకపై మరో ప్రాణం బలికాకముందే ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉపాధి హామీ కూలీల వేతనాలను వెంటనే చెల్లించాలి

## భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్

**కరీంనగర్, వుదయం**



కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కార్మికుల యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవనోపాధికి బలమైన ఆధారం అయిన గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి 125 రోజుల ఉపాధి హామీ ఇవ్వాలని ప్రభుత్వం చట్టబద్ధంగా నిర్ణయించింది.ఈ చట్టం వల్ల లక్షలాది మంది పేద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. కానీ ప్రస్తుతం ఉపాధి హామీ కార్మికులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. పని చేసిన తర్వాత కూడా వేతనాలు నెలల తరబడి రావడం లేదు. పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ విశ్రాంతి స్థలం,ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు సమయానికి రాకపోవడం వల్ల పనులు ఆగిపోతున్నాయి.అదే విధంగా ఫేస్ గుర్తింపు కోసం పని కి ముందు,తర్వాత ఫోటో తీసి అప్లోడ్ చేయడానికి సిగ్నల్స్,సాఫ్ట్వేర్ ప్రాబ్లం వల్ల ఎన్నో సమస్యలు తలెత్తుతున్నాయి. ముదురుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని వేసవి భత్యం కూడా ప్రతి కార్మికునికి కల్పించాలి.అదేవిధంగా 125 రోజులు పనిని కల్పించే ఆలోచన కింద ప్రభుత్వానికి ఉన్నట్లయితే దానికి కావలసిన బడ్జెట్ ను ఏర్పాటు చేయాలని, ఈ విషయాన్ని కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు చర్చించి కార్మికులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవాలని కోరడం జరిగింది.

# శాంతియుత వాతావరణం లో పండుగ జరుపుకోవాలి..

## కాటారం డిఎస్పి సూర్యనారాయణ



**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**

శాంతియుత వాతావరణం లో రంజాన్ పండుగ జరుపుకోవాలి అని కాటారం డిఎస్పి సూర్యనారాయణ అన్నారు గురువారం మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ లో రంజాన్ పండుగ సందర్భంగా పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి కాటారం డిఎస్పి, సూర్యనారాయణ హాజరై రంజాన్ పండుగను సంతోషంగా జరుపు కోవాలి అని, పండుగ సందర్భంగా ఎలాంటి హింసకు తావు లేకుండా, శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలి అని సూచించారు ఎవరైనా కులం, మతం, వర్గాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టే విధంగా పోస్టులు లేదా సందేశాలు పంపినట్లు గుర్తించినట్లయితే, వారి పై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని, అందరూ చట్టాలను గౌరవించి సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ సమావేశంలో మహాదేవపూర్ సీఐ ఎన్. వెంకటేశ్వర్లు, మరియు ఎస్సై పవన్ కుమార్, ఈ సమావేశంలో మహాదేవపూర్ మండల ముస్లిం హిందువులు, క్రిస్టియన్స్ మతాల పెద్ద మనుషులు పాల్గొన్నారు.

# అటవీ సంపద సంరక్షణలో మీడియా పాత్ర కీలకం

## నీరజ్ కుమార్ టేబ్రీవాల్

**ఆసిఫాబాద్, వుదయం**



అడవులు, వన్నె ప్రాణుల సంరక్షణలో మీడియా పాత్ర కీలకమని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టేబ్రీవాల్ అన్నారు. గురువారం కాగజ్నగర్ డివిజన్ సిర్పూర్ రేంజ్ మాకిడి సెక్షన్ ఇటిక్యాల పహాడ్ అటవీ ప్రాంతంలో అడవులు, వన్యప్రాణుల సంరక్షణ పై మీడియా పాత్ర అనే అంశంపై అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అటవీ శాఖ అధికారి హాజరై మాట్లాడుతూ సిరిపూర్ రేంజ్ పరిధిలోని ఇటికల పహాడ్ 250 హెక్టార్లలో అటవీ భూమిలో ప్లాంటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ గ్రామ ప్రజలు పోడు వ్యవసాయం కోసం అటవీ భూములను అక్రమంగా ఆక్రమించడం జరిగిందని, అట్టి భూమిని అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకొని దశలవారీగా ప్లాంటేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఇటికల పహాడ్ గ్రామ ప్రజలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం జక్కాపూర్ వద్ద ప్రభుత్వ భూమిని కేటాయించడం జరుగుతుందని, అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. మహారాష్ట్ర నుంచి ఈ ప్రాంతానికి పులులు వస్తున్నాయని ఈ ప్రాంతం పులులకు అనువైన ప్రాంతంగా ఉందన్నారు. పులులు వన్య ప్రాణుల సంరక్షణ కోసం అటవీశాఖ అధికారులు అటవీ భూములను కాపాడేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అటవీ చట్టాలకు లోబడి పనిచేయడం జరుగుతుందని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అటవీ వన్యప్రాణుల రక్షణలో సెక్షన్ అధికారి మోహన్ కృషి అభినందనీయమన్నారు. అనంతరం కాగజ్నగర్ డివిజనల్ అటవీశాఖ అధికారి అప్పయ్య మాట్లాడుతూ పులుల ఆవాస కేంద్రంగా ఇటికల పహాడ్ అనుకూలంగా ఉందని, అందుకోసం అటవీని అభివృద్ధి చేసేందుకు అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అటవీ సంపద వన్యప్రాణుల సంరక్షణ అటవీ చట్టాలను మీడియా ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించి సంరక్షణకు కృషి చేయాలని కోరారు. అటవీ జంతువుల రక్షణ కోసం అటవీ ప్రాంతంలో విద్యుత్ సౌకర్యం లేని ప్రాంతంలో సోలార్ ద్వారా పంపులు ఏర్పాటు చేసి నీటి వసతి కల్పించడం జరుగుతుందన్నారు. విద్యుత్ ఉచ్చులు ఏర్పాటు చేసి అటవీజంతువులను హతమార్చేందుకు చేపట్టే చర్యలను సాధ్యమైనంతవరకు తగ్గించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు అందుకు విద్యుత్ శాఖ అధికారులు కూడా సహకరించాలని కోరారు. అటవీ సంపద వన్య ప్రాణుల సంరక్షణ కోసం అటవీశాఖ అధికారులు ఎంతో శ్రమిస్తున్నప్పటికిని చట్టాలు కఠినంగా ఉన్నందున కోర్టులో సాక్షాధారాలు నిరూపణ చేయడం సవాల్ గా మారిందని నిరూపణ కానందున నిందితులకు శిక్షలు అమలు కావడం లేదని ఉందన్నారు. కాగజ్నగర్ డివిజన్ పరిధిలో అటవీశాఖ ఆధ్వర్యంలో అటవీ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి వెంకటి, శిక్షణ ఐఎఫ్ఎస్సి అధికారి భార్గవ్, జిల్లాలోని రేంజ్ అధికారులు, సెక్షన్ అధికారులు ,బీట్ ధికారులు, విద్యుత్ అధికారులు, అటవీశాఖ సిబ్బంది, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు...




**ఖమ్మం, వుదయం:**

ముస్లిం మైనార్టీ సోదరులకు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం వరంగల్ క్రాస్ రోడ్డులోని మస్జిద్ ఏ ఉమర్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ పార్టీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ముస్లీం సోదరులు రోజా ఉంటూ ప్రార్థిస్తూ అందరూ చల్లగా ఉండాలని కోరుకుంటారని తెలిపారు. రంజాన్ పండుగ అద్భుతంగా జరుపుకునే ముస్లిం సోదరులకు ముందస్తుగా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదలకు అందిస్తున్నదని, వీటిని ముస్లిం సోదరులకు అందే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ముస్లిం మైనార్టీ సోదరులకు పూర్తి రక్షణ ఇస్తూ అభివృద్ధి సంక్షేమం తగ్గకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా భగవంతుడు ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యం, చల్లగా చూడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, ఎదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్ అధికారులతో సమావేశం

**సంగరెడ్డి, వుదయం**




సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా గురువారం సంగారెడ్డి కోర్టు ప్రాంగణంలో బ్యాంకు, ఇన్సూరెన్స్ మరియు చిట్ ఫండ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. భవాని చంద్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాజీ చేసుకునే అవకాశం ఉన్న బ్యాంకు, ఇన్సూరెన్స్ మరియు చిట్ ఫండ్ సంబంధిత కేసులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. చిన్న చిన్న తగాదాల కారణంగా కేసులు నమోదై కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, ధనం వృథా చేసుకోవడం కన్నా, ఇరువర్గాలు పరస్పర సమ్మతితో లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకుని సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవాలని సూచించారు. న్యాయవాదులు ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి పూర్తి సహకా రం అందించాలని, కేసులు రాజీ ద్వారా పరిష్కారమవడం ద్వారా కక్షిదారులకు తగిన నష్టపరిహారం అందే లా చూడాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్, బ్యాంకు అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులు, ఇన్సూరెన్స్ స్టాండింగ్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**చండూరు, వుదయం**

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఏలే వజ్రమ్మ అకాల మరణం చెందగా మున్సిపల్ చైర్మన్, గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. తక్షణ ఖర్చుల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు.అలాగే 10వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్ రూ.5,000 ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, 7వ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మా వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కల్లెట్ల మారయ్య, ఏలే సుధాకర్, సరికొండ వెంకన్న, ఏలే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి 1,75, వేలు చెక్కుల అందజేత..



**రాయపర్తి, వుదయం:**

మండలం జగన్నాథపల్లి గ్రామానికి చెందిన దేడావత్ వినోద కి ఆరోగ్య చికిత్స నిమిత్తం రూ.1 లక్ష 75 వేల విలువైన ఎల్ఓసి (LOC) ను పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి గారు అందజేశారు.ఈ (LOC) పత్రాన్ని వినోద కుమారుడు ఉదయ్ కిరణ్ కు ఎమ్మెల్యే అందజేయడం జరిగింది.

# ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట, వుదయం**

ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలో మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్, కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు జబ్బార్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును ఆయన స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కోదాడలో ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. షాదీ ఖానా నిర్మాణానికి రూ.3 కోట్లు, ఈద్గా అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేశామని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. ముస్లిం యువత చదువుకుని అభివృద్ధి చెందాలని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. జబ్బార్ చేస్తున్న సామాజిక సేవ అభినందనీయమని మంత్రి ప్రశంసించారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ ఈద్ ముబారక్ తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ కొరతపై స్పందిస్తూ డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమస్యపై శుక్ర వారం హైదరాబాద్‌లో చీఫ్ సెక్రటరీ, గ్యాస్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పరిష్కారం తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, పారా సీతయ్య, అల్తాఫ్ హుస్సేన్, చింతలపాటి శ్రీనివాస్, ఈదుల కృష్ణయ్య, బాగ్దాద్, బాజన్, కౌన్సిలర్లు షాబుద్దీన్, షఫీ, మైనార్టీ నాయకులు యాజాజ్, మహిమూద్, జానీ, షమ్మీ, అలీ భాయ్, ఆర్డీఓ సూర్య నారాయణ, తహసీల్దార్ వాజిద్ అలీ, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ శంకర్ నాయక్, కమిషనర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి పెళ్లి కూతురికి పుస్తె మట్టెలు అందజేత

**కామారెడ్డి, వుదయం:**



కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన గద్దె లహరి తల్లిదండ్రులు లేనందున ఇంట్లో పరిస్థితి బాగా లేనందున పెళ్లికూతురి అక్క గద్దె హారతి కుటుంబ సభ్యులు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని కోరగా వెంటనే స్పందించి పెళ్లికి సంబంధించిన పుస్తె మట్టెలు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ, మాజీ కౌన్సిలర్లు పిడుగు మమత ఉన్నారు.